విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 24 జనవరి 2025 8 పేజీలు

.... యువతకు ....

ఉపాధి కల్పనే లక్ష్యం

- నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్ ప్రణాళిక
- జిల్లా కలెక్టర్, డా. ఎస్.వెంకటేశ్వర్

వార్త 2లో

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్, ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా నైపుణ్య అభివృద్ధి, సంకల్ప ఫండ్స్, ఇతర ప్రాజెక్టులు కార్యాచరణ ప్రణాళికల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-పుంగనూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఏట వాకిలి గ్రామానికి చెందిన గంగాధర (45), దిగువపల్లికి చెందిన వెంకటరమణ (54) ఇరువురు ద్విచక్ర వాహనంలో పుంగనూరుకు వస్తుండగా ఏటా వాకిలి క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీ ఢీకొనడంతో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందారు. కొన ఊపిరితో ఉన్న గంగాధర్ ను ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనం ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం తెలియజేస్తామని తెలిపారు.

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో

ఏనుగులు

- భయంతో పరుగులు తీసిన భక్తులు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల ఘాట్ రోడ్డులో స్వామివారి దర్శనానికి వెళుతున్న భక్తులను ఏనుగులు భయపెట్టాయి. మొదటి ఘాట్ రోడ్డు లోని ఏడవ మైలు సమీపంలో ఏనుగుల గుంపు సంచరించాయి. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి ఏడవ మైలు ఘాట్ రోడ్డు వద్దకు చేరుకున్న ఏనుగుల గుంపు రోడ్డుకు పక్కనే ఉన్న చెట్లను విరిచి తిన్నాయి. ఘాట్ రోడ్డుపై స్వామివారి దర్శనానికి వెళుతున్న భక్తులు భయాందోళనకు గురయ్యారు. భక్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో ఏనుగుల మందను అటవీ ప్రాంతంలోకి పంపేందుకు ప్రయత్నించారు.

ముగ్గురు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్స్ అరెస్ట్

- 7 టన్నుల ఎర్రచందనం దుంగలు స్వాధీనం

2లో

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శ్రీవారి మెట్టు ద్వారా వెళ్లే భక్తులకు గురువారం నుండి టోకన్లు జారీ కి టిటిడి శ్రీకారం చుట్టింది. దీంతో రాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి చంద్రగిరి శ్రీనివాస మంగాపురం మీదుగా నడుచు కుంటూ శ్రీవారి మెట్టు ద్వారా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు ఊరట లభించినట్లయింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కొని కొద్ది రోజులపాటు శ్రీవారి మెట్టు మార్గంలో దేవస్థానం టోకన్లు జారీ నిలిపివేసిన సంగతి విధితమే. తిరిగి గురువారం నుండి శ్రీవారి మెట్టు వద్ద స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు టోకెన్లు జారీ చేస్తున్నారు. శ్రీవారి మెట్టు మొదటి మెట్టు వద్దనే ఈ టోకెన్లు జారీ చేయడం జరుగుతున్నది. టోకెన్ తీసుకున్న అనంతరం భక్తులు మార్గమధ్యంలో స్టాంప్ వేసుకొని వెళ్ళవలసి

2

శ్రీవారి మెట్టు ద్వారా వెళ్లే భక్తులకు టోకన్లు జారీ

ఉపాధి కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో నిరుద్యోగ యువత కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంకల్ప ఫండ్స్, వినియోగించి ప్లానింగ్ ద్వారా కోర్సులకు శిక్షణ తరగతులు, స్వయం ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఎస్వీ యూనివర్సిటీలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెల డ్రోన్ ట్రైనింగ్ మీద శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఆర్ఎస్ఇటిఐ సంస్థ, ద్వారా నారావారిపల్లి లోని యువత కోసం లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట నందు త్వరలో పిఎంకెవివై- స్కిల్ హబ్, ఇతర శిక్షణ కేంద్రం లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలియజేశారు. పీఎం విశ్వకర్మ లో శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు త్వరలో వారికి డిబిటి సాయం, టూల్ కిట్స్ అందజేయాలని అంతేకాకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. జిల్లాలోని 21 సంవత్సరాలు పైన 24 సంవత్సరాల లోపల ఉన్న యువతీ, యువకులు పీఎం ఇంటర్న్ షిప్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్న్ షిప్ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. పీఎం ఇంటర్న్షిప్, పీఎం విశ్వకర్మ, పీఎంకెవివై పథకాల ప్రోగ్రెస్ సమీక్షిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో తిరుపతి జిల్లా మొదటి స్థానం లో ఉన్నందుకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని అభినందించారు. తిరుపతి జిల్లాలోని యువతి, యువకులను ఉద్దేశించి రాబోయే రోజుల్లో ప్రతి ఒక నియోజకవర్గంలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు మెరుగ్గా కల్పించాలని తెలియజేశారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని జిఎం,పరిశ్రమలు, డిఇఓ, ఎంప్లాయిమెంట్, పిడి, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని భారీ, మధ్యతరగతి పరిశ్రమంలోని అవకాశాలను ఇదివరకే గుర్తించడం జరిగిందని ఈ గుర్తించిన అవకాశాలను యువతకి జాబ్ మేళాల ద్వారా ఇండస్ట్రీ కస్టమైసేడ్ స్కిల్ ట్రైనింగ్ ద్వారా ఉపాధి కల్పించవలసిందిగా ఆదేశించారు.జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎలక్ట్రీషియన్, వైర్ మెన్, మోటార్ మెకానిక్ విభాగాలతో ప్లంబర్, కార్పెంటర్ తదితర అంశాల్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ డిఆర్డిఏ ,ప్రాజెక్ట్ డైరెక్టర్, టీ.ఎన్.శోభన్ బాబు, జిఎం, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ శ్రీరామ్ మూర్తి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆర్. లోకనాథం శ్రీ పద్మావతి యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రతినిధులు, ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి, ఎడి న్యాక్ సతీష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, వెంకటరమణ, సరిత, జిడిఎం, సీడప్, ఐటిఐ, పాలిటెక్నిక్ కన్వీనర్స్, ఎస్సి , ఎస్టి, బీసీ, డిడి, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీలు, ఏపీ ఎస్ఎస్డిసి, నాక్, సీడ్ యాప్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు టోకన్లు జారీ

(మొదటి పేజీ తరువాయి) వుంది. వైకుంఠ ఏకాదశి పునస్కరించుకొని 10 రోజులు శ్రీవారి మెట్టు వద్ద టోకన్లు దేవస్థానం నిలిపివేయడంతో భక్తులు తీవ్ర మనో వ్యదకు గురయ్యారు. గురువారం నుండి శ్రీవారి మెట్టు ప్రాంతంలో టోకన్లు జారీ చేయటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లర్స్ అరెస్ట్

విశాలాంధ్ర–తిరుపతి: ముగ్గురు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.4.5 కోట్ల విలువ గల సుమారు 7 టన్నుల ఎర్రచందనం దుంగలు మరియు ఒక కంటైనర్ లారీని తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనము చేసుకున్నారు. తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు హెడ్ సుబ్బారాయుడు, వారి సూచనలమేరకు పీ.శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తూరు – వేలూరు రోడ్డు పనాటురు సమీపమునగల అండర్ బ్రిడ్జ్ సమీపమున ఎర్రచందన అక్రమ రవాణా నివారణ లో భాగం గా రెడ్ శాండర్ టాస్క్ ఫోర్సు వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా కంటైనర్ లారీని కొద్ది దూరములో ఆపి సదరు వాహనము నుండి ముగ్గురు వ్యక్తులు క్రిందకు దిగి పారిపోవుటకు ప్రయత్నము చేయగా టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని పట్టుకొని, కంటైనర్ వాహనంను తనికీ చేయగా అందులో అక్రమంగా లోడు చేయబడిన ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన ముగ్గురు ముద్దాయి లను విచారించగా తమిళనాడు రాష్ట్రం సేలం సమీపమున గల గోడౌన్ నుండి రెడ్ శాండర్ లాగ్స్ అస్సాంకు అక్రమంగా తరలిస్తున్నట్టు తేలింది. పట్టుబడిన వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్రం చెన్నైకు చెందిన నరేంద్ర కుమార్ ఏ మణి, అస్సాం కు చెందిన బినోయ్ కుమార్ భగత్ మరియు రాజస్తాన్‌కు చెందిన విజయ్ జోషిగా గుర్తించి వారిని అరెస్టు చేశారు. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు 4.5 కోట్ల ఉంటుందని అంచనా. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు సిబ్బందిని టాస్క్ ఫోర్సు హెడ్ సుబ్బారాయుడు అభినందించారు. ఈ ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి రివార్డులు ప్రకటించడమైనది.

మనసున్న నాయకుడు నారా లోకేష్ : వేనాటిసతీష్ రెడ్డి

విశాలాంధ్ర –సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మొదట భారీ కేక ను కట్ చేసి వేనాటి సతీష్ రెడ్డి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,జనసేనపార్టీ,బిజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమె ంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తండ్రిలోని మంచితనాన్ని పునికి పుచ్చుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తలను అడగ్గానే సహాయం అందించే మంచి మనసున్న మా యువ నాయకులు నారా లోకేష్ అన్నారు. పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్‌లో అన్నదాన కార్యక్రమంను తిరుపతి జిల్లా బీసీ సెల్ నాయకులు చిట్టేటి పెరిమాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సిపురంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, ప్రజా నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్ధన్ చౌదరి, ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అలాగే అనుప్పల్లిలో ,రూపు రాయలు ఆధ్వర్యంలో యువత,టిడిపి నాయ కులు కార్యకర్తలు అభిమానులు నడుమ భారీ కేక్ కట్ చేసి లోకేష్ బాబు జన్నదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ క్షేత్రం లో ప్రతిభా వంతుల నడుమ భారీ కేక్ కట్ చేసి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే నరసింహా రెడ్డి, కొల్లంగుంట ముని రామిరెడ్డి,చేకూరి వెంకట ప్రసాద్, రాయల చెరువు నీటి సంఘాల అధ్యక్షుడు కే అర్జున్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, చెరుకూరి రవి ప్రసాద్ నాగభూషణం, టి వెంకటేష్ రెడ్డి, ఆకా దేవరాజులు, బాబయ్య, ప్రభాకర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు: విద్యావ్యవస్థలో నవీన మార్పులతో,కోటి మంది సభ్యత్వాలతో, యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యం గ నవశకానికి నాందిగా యువతరానికి స్ఫూర్తిగా యువనేత నారా లోకేష్ నిలిచారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కొనియాడారు యువనేత మానవ వనరులు, విద్య, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పుత్తూరు నందు ఘనంగా.నిర్వహించారు.కార్వేటినగరం సర్కిల్ నందు కేక్ కట్ చేసిన అనంతరం వేద వ్యాస డిగ్రీ కాలేజీ నందు ఎన్టీఆర్ బ్లడ్ బ్లాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదానం శిబిరం లో పాల్గొని విద్యార్థుల కు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ధేయ్యంగా రాజకీయాలలో అడుగులు వేసిన నారా లోకేష్ రాజకీయాలలో తనదయిన మార్కుతో ముందుకు సాగుతూ యువ గళ సారధిగా గత రాక్షస నియంత పైన పోరాడి నవ శఖానికి నాంది పలుకుతూ విద్యావ్యవస్థలో నవీన మార్పులతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన వైనం స్ఫూర్తిదాయకమని అన్నారు.రానున్న రోజుల్లోనారాలోకేష్‌దేశంగర్వించదగ్గగొప్ప నేతగా ఎదగాలన్నారు.

కొత్త హంగులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ముందడుగు

విశాలాంధ్ర–రేణిగుంట: రేణిగుంటలోని వారపు సంతలో అభివృద్ధి పనులకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ప్రస్తుతం సంతలో అంతర్గత సిమెంట్ రోడ్లు, నూతన బాత్రూంల నిర్మాణం, తాగునీటి సౌకర్యార్థం బోరు వేసేందుకు పూజలు చేసి పనులను ప్రారంభిం చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. నేను ఎమ్మెల్యే అయిన ఏడు నెలల లోనే అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నానని ఈ ఐదు సంవత్సరాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మొత్తం సిమెంటు రోడ్లు, విద్యుత్ దీపాలతో రూపుదిద్దడమే ధ్యేయంగా ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. రేణిగుంటలో వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా తెలుగు గంగ వాటర్ ను స్టోరేజ్ చేసి నీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రేణిగుంట మరింత అభివృద్ధి చెందుతు ందని ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేస్తానని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు చిరంజీవి, టిడిపి మండల అధ్యక్షుడు మణిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, గంగమ్మ గుడి వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి, కొరియర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శక్తి పీఠంలో ఘనంగా కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు కట్ట సమీపాన కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర నంద భారతి మహాస్వామిచే నిర్మించిన శ్రీ శక్తి పీఠంలో శ్రీ సిద్దేశ్వరానంద మహాభారత స్వామి వారు నేడు 90వ వసంతుల్లోకి అడుగు పెట్టిన సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు ముందుగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న యాగానికి పూర్ణహతి సమర్పించారు, గోపూజ నిర్వహించినంతరం స్వామివారిని పల్లకి పై ఊరేగింపుగా తీసుకొచ్చారు పలువురు పీఠాధిపతులు, అర్చకులు లక్ష ముత్యాలు, 1000 కేజీల వివిధ రకాల పూలతో పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం నవరత్నాలను అక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదంగా అందజేశారు. స్వామి వారి జన్మదిన సందర్భంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాల్లానుంచి అధిక సంఖ్యలో భక్తులు శక్తిపీఠం చేరుకుని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా శక్తిపీఠానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

కార్వేటి నగరంలో ఘనంగా

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం టిడిపి కార్యాలయంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ, ఐటి మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను టిడిపి అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలంటూ అదే విధంగా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలోకార్యదర్శి రాజేందర్ రెడ్డి,బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై,జిల్లా యువత కార్యదర్శి బీగాల రమేష్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్దాసరి గణేష్, వాసు దేవ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రవికు మార్, రాంబాబు రెడ్డి, భద్ర రాజు, సురేష్ రాజు గణేష్ రాజు, అయ్యప్ప మందడి, చందాని అన్నా రెడ్డి రమేష్ రెడ్డి చంగల్ రాయలు హేమంత్‌రెడ్డి,దేవా రెడ్డి, కుప్పారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నవతరానికి నడకనేర్పిన నాయకుడు లోకేష్.. ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నవతరానికి నడకనేర్పిన నాయకుడు నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకలును చంద్రగిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి నాని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. చంద్రగిరి పట్టణం టవర్ క్లాక్ వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నానికి టిడిపి శ్రేణులు బాణా సంచా మోతతో స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు పులివర్తి నాని పంచిపెట్టారు. చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గౌస్ బాష, నాయకులు మొక్కల కుమార్ రాజారెడ్డి, వీరంగారి రమేష్ రెడ్డి, దుబాశి రామ్మూర్తి, లంకెల్ల లలిత, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, రాజుల వినోద్ రెడ్డి, బాపను పట్టు అమ్ములు, సక్కూరు ధనంజయ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, విసిరిపాటి శంకర్, షేక్ మన్సూర్, హేమాద్రి నాయుడు, మునిరత్నం నాయుడు, మండే రావు, చంగ్రాయులు, పాలెం మనోహర్ భారీగా కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం గురువారం రోజున కావడంతో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశం మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు భారీ కేకులు ఏర్పాటు చేసి కట్ చేసి ఒకరికొకరు పంచుకొని సంబరాలు జరుపుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ లో విద్యాశాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి విద్య అందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన ఎంతో శ్రమించడం జరిగిందన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తలకు కుటుంబ పెద్దగా నిలబడడం జరిగిందన్నారు. అలాంటి మా యువ నాయకుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అలాగే రాజకీయంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ చదల వెంకట్ రెడ్డి సుబ్రమణ్యం రాజు దినేష్ సుకుమార్ బీమా గాని పల్లి రమణ సుబ్బు సుబ్రహ్మణ్యం గంగాధర చంద్రశేఖర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో : గూడూరు పట్టణంలోని సంగం థియేటర్

కూడలి వద్ద మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కాపు నాడు కార్యదర్శి కంకణాల పెంచల్ నాయుడు కేకును కటింగ్ చేసి పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంత్రి నారా లోకేష్ భవిష్యత్ లో మరెన్నో పుట్టిన రోజు లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుబ్బా నరసింహులు,కన్నా రాజేష్,రాము,తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత - మీజీవితానికి రక్ష

- గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రహదారి భద్రత మీ జీవితానికి రక్ష అని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్ప కుండా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్టీవో కిషోర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఆజాద్ జాకీర్, శాంతి, ప్రభాకర్, ఆర్టీవో సిబ్బంది శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, రాజయ్య, రామకృష్ణ, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన ని పురస్కరించుకొని టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధాశ్రమంలో భారీ కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెడుతూ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధు రాయల్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తపించే నేత పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్న నేత నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చే నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాజకీయంగా మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ రాయల్ అజీజ్ భాష వసీం వెంకటేష్ సయ్యద్ భాష కె ఎస్ నయంతుల్లా సాధిక్ సాదిక్ గౌస్ షాబీర్ ముబారక్ షబ్బీర్ బాబా నూర్ ముజ్జు సుహేల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

.... ఎలుకల నివారణపై ....

రైతులు అవగాహన కలిగి ఉండాలి : ఏవో భారతి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : పంటను నా శనం చేస్తున్న ఎలుకలు నివారణకు రైతులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి భారతి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఆర్ అనంత పురం గ్రామంలో గురువారం సామూహిక ఏలుకుల నివారణ కార్యక్రమం చేపట్టారు. సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా వ్యవసాయ సంచాలకు ఆదేశాలతో మండలాల్లోని గ్రామాలలో రైతు సేవా కేంద్రాలు వద్ద రైతులకు ఎలుకల నివారణ కోసం ఎలుకలు నిర్మూలన మందు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులంతా అన్ని ప్రాంతాల్లో ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని అమే సూచించారు.ఎలుకలు వల్ల వరి పిలకలు దశలో 40 నుంచి 60 శాతం మేర నష్టం కలుగుతుందన్నారు రసాయనిక పద్ధతులు ఏనుగుల నివారణ లో ముఖ్యంగా మూడు రకాలు రసాయనిక వాడకంలో ఉన్నాయి 1 అల్యూమినియం జింక్ ఫాస్ఫేట్, 2 బ్రోమోడెలోన్100 శాతం రాయితీ ఉన్నది. 3 అల్యూమినియం పాస్పెట్, ఈ రసాయనికి వాడకాలతో ఏలుకుల నివారణకు సాధ్యమవుతుం దన్నారు. ఎలుకలు చాలా తెలివైన జీవి ఇవి విత్తనాలను, నారు మొక్కలను, ఆకులు, కాండాలను, పూతను నాశనం చేస్తాయని వీటి నివారణకు సంబంధించి పొగపెట్టె విధానం, ఎలుకల సహజ శత్రువులను పెంపొందించే విధానం ఎర పద్ధతి లేదా రసాయన మందులు వినియోగం ద్వారా వీటిని నివారించవచ్చన్నారు. బ్రోమోడియోలిన్ మందులను వినియోగించి ఎలుకలు కలుగులో పెట్టడం ద్వారా ఎలుకలను నివారించవచ్చన్నారు. రైతులు ఈ విధానాన్ని ఉపయోగించి పంటలు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తిరుపతి ఎమ్మెల్యేచే 'బీస్' డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి బిస్ 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు బీస్ చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి తోకల అశోక్ కుమార్ లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి పట్టణంలోని అరే నెక్స్ హెూటల్ లో శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు చేతులమీదుగా బీస్ డైరీ-2025 ని ఆవిష్కరించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న బలిజ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న ప్రణాళికలకు అనేక దేశాల ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు ప్రశంసిస్తున్నారని నారా లోకేష్ మంత్రి అయిన తర్వాత విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువచ్చారని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును ఎమ్మెల్యే సునీల్ కుమార్ , నాయకులు కట్ చేసి అందరికీ అందించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువకులు నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ యువ నాయకులు నారా లోకేష్ దావోస్ పర్యటనలో అనేక కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రానికి పలు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని లోకేష్ బాబును కంపెనీ ప్రతినిధులు అందరు ప్రశంసిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ లో అనేక మార్పులు తీసుకువచ్చారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,రహీం ,వెంకటేష్, సునీల్ ,మట్టం శ్రావణి రెడ్డి ,లీలావతి ,శ్రీదేవి, భారతి ,తదితరులు పాల్గొన్నారు .

రైతులను అన్ని విధాల ఆదుకోవడమే లక్ష్యం

నరసింగాపురం సింగిల్ విండో అధ్యక్షుడిగా వినోద్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం నరశింగాపురం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులుగా యువ నాయకుడు రాజులుగారి వినోద్ రెడ్డి పేరును పులివర్తి నాని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముందుండి కృషి చేస్తున్న యువ నాయకుడు మండల తెలుగు యువత అధ్యక్షులు సౌమ్యశీలి రాజులుగారి వినోద్ రెడ్డిని పార్టీ సీనియర్ నాయకులతో కలిసి చర్చించి ఎమ్మెల్యే పులివర్తి నాని వినోద్‌ను నరసంగాపురం రైతు సేవ సహకార సంఘం అధ్యక్షు లుగా నియమించారు. కేంద్ర కార్యాలయము నుండి అధికారి కంగా ఉత్తర్వులు అందిన వెంటనే ఆయన ఆ పదవికి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడు తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రభుత్వము నుండి రైతులకు వర్తించే అన్ని రకాల సబ్సిడీ లోన్లు ఎరువులు, విత్తనాలను సకాలంలో రాబట్టి రైతులు కు అందిస్తామని తెలిపారు. సొసైటీని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు రైతులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని, ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన సీనియర్ నాయకులు కుమార్ రాజారెడ్డి, వీరంగారి రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాష, సహకరించిన కూటమి ప్రభుత్వ పార్టీ నాయకులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు గురవారం తొట్టంబేడు మండలం చంద్రబాబునాయుడు కాలనీలో ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నారా లోకేష్ విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. నారా లోకేష్ మానవ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యా విధానంలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరిస్తూ... వారి అభిమానం చూరగొంటున్నారన్నారు. నారా లోకేష్ మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని గాలి మురళినాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, వెంకటేష్, బాలసుబ్రమణ్యం, మోహన్ రావు, గోపాల్, నాగేశ్వరరావు, ఏ. వెంకటేశ్వర్లు, భార్గవ్ కుమార్, సుబ్రహ్మణ్యం, సూరయ్య, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

25న జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: ఈనెల 25న గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపి అధ్యక్షతన ఉదయం 10:30కి జనరల్ బాడి సమావేశం నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసి, అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆటో రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సూళ్లూరుపేట ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నిర్మాణ సభలో జిల్లా కార్యదర్శి ఎన్ శివ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని 60 ఏళ్లు నిండిన ప్రతి ఆటో కార్మికులకు 7వేల రూపాయలు పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు అంతేకాకుండా ఆటో కార్మికుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ద్వారా ఆరోగ్య భీమా అందించాలని ఆటో డ్రైవర్లకు వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని కోరారు. ఈ చలాన్ లను రద్దు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న ఈ చలాన్ లను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో వ్యవసాయం తరువాత అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రంగం ఆటో కార్మిక రంగమని అటువంటి ఆటో కార్మిక రంగం పట్ల వివక్షతగదని ఆటో కార్మికుల సేవలను గుర్తించి వారిపై పోలీసులు ఆర్టీవోలు మరియు ప్రధానంగా ఫైనాన్స్ కంపెనీల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి ప్రమీలమ్మ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అపాచీ పరిశ్రమలో రోడ్డు భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర-తడ: రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే క్రమంలో గురువారం అపాచీ పరిశ్రమ ఆవరణంలో బస్సు డ్రైవర్లు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సూళ్లూరుపేట సిఐ మురళీ కృష్ణ బస్సు డ్రైవర్లకు పలు సూచనలు సలహాలను అందజేశారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని వేగంగా వాహనాలను నడపవద్దని అనవసరంగా ముందు వెళ్తున్న వాహనాల ను ఓవర్ టెక్ చేయవద్దని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని బస్సు డ్రైవర్లకు పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో తడ ఎస్ఐ కొండప్ప నాయుడు, అపాచీ పరిశ్రమ పీఆర్ఓ మోహన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిపై సమాచారం ఇవ్వాలి

సిపిఐ చిన్ని రాజ్ డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలం కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉన్న ఆక్రమణ భూమి పై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాల అందించాలని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం ను సిపిఐ నాయకుడు ఆంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చిన్ని రాజ్, కత్తి ధర్మయ్యలు మాట్లాడుతూ కనమనంబేడు రెవెన్యూ లేక దాఖలలో ఉన్న సర్వేనెంబర్ 252, 253లలో సుమారు ఏ1-75 సెంట్లు భూమి స్థానికేతురుడు డాక్టర్ బత్తయ్య నాయుడు ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేసుకున్నారు. ఈయన గతంలో కొంత భూమిని ఆక్రమించుకొని కోర్టులో లోకాఅదాలత్‌లో వారి భాగస్వాముల మధ్య వివాదం పరిష్కరించు కున్నారు. అందులోనే ఈ నెంబర్లు పొందుపరిచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి వివాదంపై తహసీల్దార్ కార్యాలయం లో వివరాలు పరిశీలించగా ఈ భూమికి సంబంధించినటువంటి సమాచారం ఎలాంటి రికార్డులలో లేదని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం వెల్లడించారని తెలిపారు. ఈ వివాదాస్పద భూమి కనమనంబేడు గ్రామంలో ఉన్న ఉమ్మడి కుటుంబంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా అందించాలని వినతిపత్రం అందించారు. సిపిఐ నాయకులతోపాటు గ్రామ సర్పంచ్ జనార్ధన్, పెద్దమనుషులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తాజా ఆకుకూరలతో భోజనం పెట్టాలి

రెండవ ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో తాజా ఆకుకూరలు తో కలిగిన భోజనం ఏర్పాటు చేయాలని మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రాంగణంలోని న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. సందర్భంగా విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారంలో తాజా ఆకుకూరలను చేర్చుకోవడం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. వీటిని కిచెన్ గార్డెన్‌లో సులభంగా పెంచుకోవచ్చు. కిచెన్ గార్డెన్‌లో పెంచుకునే కొన్ని ఆకు కూరలు ఏవంటే.. గోంగూర, చిర్యాకు, తరుగాకు, తోటాకు, మెంతాకు, బెండకాయ, చిక్కుడుకాయ, సొరకాయ, బీరకాయ, ముల్లంగి, కూరగాయలు విత్తనాల తో పాఠశాల ప్రాంగణంలోని కొంత స్థలాన్ని చదును చేసి కిచెన్ గార్డెన్ పెంచుకోవాలన్నారు, వంటకు విద్యార్థులు వాడే వ్యర్థమైన నీటిని పాదులకు నీరు కట్టుకోవాలని అన్నారు. వీటిని సేంద్రియ పద్ధతుల పండించిన కూరగాయలు ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు, మార్కెట్ నుంచి అన్ని తెచ్చుకొని వంట చేసే సమయానికి సాధ్యపడదు, మనకు అందుబాటులో ఉన్న తాజా కూరగాయలతో విద్యార్థుల యొక్క ఆరోగ్యం కోసం ఆహారాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ పద్ధతి తాజాగా ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

చెన్నూరును గ్రామ పంచాయతీ గానే కొనసాగించండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామాన్ని గూడూరు మున్సిపాలిటీలో చేర్చొద్దని గ్రామ పంచాయతీ గానే కొనసాగించాలని గ్రామ ప్రజలు వినతులు అందచేశారు. గురువారం గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు. ఈయనుకు గ్రామస్తులు చెన్నూరును గ్రామం గానే కొనసాగించాలని వినతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, కాటికాల శ్రీనివాసులు, ప్రసాద్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ డ్రైవ్‌లో 34 మంది ఎంపిక

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ, గోవింద పాలెం లోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఫస్ట్ సోర్స్ ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలకు 165 మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 34 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు ప్లేస్మెంట్ ఆఫీసర్ శశి కుమార్ తెలియజేశారు. ఎన్నికైన అభ్యర్థులకు ఫస్ట్ సోర్స్ అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా కళాశాల చైర్మన్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.మాణిక్యం, ఎంబీఏ ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్ మరియు అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

డిజిటల్, ఆర్థిక, అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యం

ఉల్లాస్ రెండో విడత శిక్షణలో జిల్లా నోడల్ అధికారి ప్రసాద్

విశాలాంధ్ర-సత్యవేడు: ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతను సాధించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని తిరుపతి జిల్లా ఉల్లాస్ జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో వాలంటీర్ టీచర్స్కు రెండో విడత ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉల్లాస్ జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ కేరళ తరహాలో నూటికి నూరు శాతం ఇక్కడ కూడా అక్షరాస్యత సాధించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్యంగా ఆర్థిక భావనలు, ప్రణాళికల వ్యూహంతో సన్నద్ధం చేయడం, ఆర్థిక నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేల చూడాలన్నారు. తద్వారా ఆర్థిక వనరులపై నియంత్రణ వస్తుంది అన్నారు. దీంతోపాటు రుణాలు తీసుకోవడం, స్వయం సహాయక సంఘాలకు స్థిరత్వం ఏర్పడుతుందన్నారు. అలాగే డిజిటల్ అక్షరాస్యతలో ఆర్థిక వనరులను యాక్సిస్ చేయడంతో పాటు ఖాతాల నిర్వహణలో డిజిటల్ అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు.ఇదేగాక మొబైల్ బ్యాంకింగ్, ఆన్లైన్ చెల్లింపుల వ్యవస్థలను ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు. క్రియాత్మక అక్షరాస్యతలో మహిళలకు ఆర్థిక పత్రాలు,ఒప్పందాలను అర్థం చేసుకోవడంలో తగిన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. అందుకని ఉల్లాస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి మండలంలో 43 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. దీని ద్వారా 432 మంది అభ్యాసకులకు వాలంటీర్ టీచర్స్ అక్షరాలను నేర్పించడంతోపాటు ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతపై బోధిస్తారు అన్నారు. సూపర్వైజర్ తామస్ మాట్లాడుతూ ఉల్లాస్ కేంద్రాలను అంగన్వాడి, రచ్చబండ, దేవాలయాల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు. జనవరి 23 నుంచి మార్చి నెల ఆఖరి వరకు ఉల్లాస కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తదనంతరం ఉల్లాస్ కార్యక్రమాలు సంబంధించిన క్యాలెండర్లను అధికారులు ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్ టీచర్లకు వాచకాలు, పెన్నులు, క్యాలెండర్లు తదితర 9 రకాల బోధన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ పయని, శివకుమార్, పురుషోత్తం, మంగయ్య, అకౌంటెంట్ కాంచన, పలువురు వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పుత్తూరు: నగిరి పట్టణంలో ఉన్న పేదలకు కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి. సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ డిమాండ్ నగిరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన నగరి సిపి పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. నగిరిలో పట్టణంలో ఉన్న అర్హులైన పేదలకు మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి. సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పేదల సొంతింటి కల నెరవేరలేకపోతున్నది. మున్సిపాలిటీ లో పనిచేయు మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహ నిర్మాణాన్ని నిర్మించి ఇవ్వాలని నగిరి పట్టణంలో ఉన్న పేదలకి కార్మికులకు కూడా ఇంటి స్థలాలు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కార్పొరేషన్లలో పనిచేసేటువంటి కార్మికులకు కాలనీ ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగింది మన నగిరి మున్సిపాలిటీ పరిధిలో అనేక సందర్భాల్లో అధికారులకు దృష్టికి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వారికి న్యాయం జరగలేదు. కావున కొత్తగా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గతంలో జగనన్న కాలనీలో కూడా కార్మికులకు న్యాయం జరగలేదు. కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేస్తే అత్యవసర పరిస్థితుల్లో పనులు చేసే దానికి కూడా రావడానికి ఇబ్బంది లేక ఉంటుంది కావున అధికార యంత్రాంగం ఆ విధంగా వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నగిరి శాసనసభ్యులు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గం కార్యదర్శి కోదండయ్య, సిపిఐ పార్టీ కార్యదర్శు వేలన్ నాయకులు మురళి రాజేంద్ర సతీష్ నాగరాజు శేఖర్ సుబ్రహ్మణ్యం జానకిరామ్ చిన్న రాసు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ

ఏఐటీయుసి మొదటి మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు: నిరంతరం కార్మికుల హక్కుల కోసం వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పోరాడుతున్నది కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఏఐటియుసి నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి సంఘటిత అసంఘటితర కార్మికులు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే ఏఐటీయూసీ నియోజకవర్గ మొదటి మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ నాయకులు గోవిందస్వామి జయ కుమారి అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం నియోజకవర్గంలో ఉన్న స్కీం కార్మికులు అయినా (ఆశ అంగన్వాడీ మధ్యన భోజన పథకం మరియు స్కూల్ హాయమ్మలు) కనీస వేతనం 26,000 పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు నియోజకవర్గంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు ప్రతినెల జీతాలు వేయడం లేదు. పెండింగ్లో ఉన్న జీతాలు సుమారు 20 నెలలు ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన 648 జీవో ప్రకారం పదివేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు. వాటిని నిర్వీర్యంచేస్తున్నాయి. కావున వెంటనే

కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధించాలని. నియోజకవర్గంలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేదలకి కార్మికులకు మూడు సెంట్లు భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నియోజకవర్గంలో ఉన్న కార్మిక వర్గ సమస్యల పైన ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించుటకు ఈ మహాసభ వేదిక ఉన్నది ఏ మహాసభలకు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవిందస్వామి స్కూల్ హాయ్మమల జిల్లా కార్యదర్శి జయ కుమారి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్, ఏఐటియుసి నాయకులు సతీష్, చిన్నదాసు, నియోజకవర్గ నాయకులు మంజుల, ఇంద్రాణి, చిన్నబ్బ, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరివిలో ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీలోనే టిల్ హెల్త్కేర్ కంపెనీ, శ్రీసిటీ ఫౌండేషన్తో కలిసి చెరివి గ్రామంలో నిర్వహించిన మూడు రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం గురువారంతో ముగిసింది. టిల్ హెల్త్కేర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. మొత్తం 505 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో 242 మందికి కంటి చుక్కల మందులు, 279 మందికి కంటి అద్దాలు అందజేశారు. 48 కేసుల్లో శుక్లం (కాటరాక్ట్) ఉన్నట్లుగా గుర్తించారు. అన్ని పరీక్షలు, మందులు, కంటి అద్దాలు పూర్తిగా ఉచితంగా అందజేశారు. కాటరాక్ట్ ఆపరేషన్ అవసరమైన రోగులకు, చెన్నైలోని శంకర నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్ చేయించుకోవాలని సిఫార్సు చేశారు. ఈ శిబిరానికి టిల్ హెల్త్కేర్ డైరెక్టర్ అజయ్ కుమార్, ప్లాంట్ ఆపరేషన్స్ హెడ్ అరుణ్ మాంగ్లా, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి నిరీషా సన్నారెడ్డి హాజరయ్యారు. టిల్ హెల్త్కేర్ హెచ్ఆర్ మేనేజర్ రవిచంద్ర, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ మూడు రోజుల కాంప్ నిర్వహణను సమన్వయం చేశారు. శంకర నేత్రాలయ శ్రీసిటీ యూనిట్ కంటివైద్యుల బృందం, పారామెడికల్ సిబ్బంది వైద్య సేవలు అందించారు.

ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దిగ్గజ స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రముఖ విప్లవ నాయకుడు, దేశ భక్తుడు, జాతీయవాది సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ను యావత్ దేశం స్మరించుకుంటుందని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాల్గొనడం విశేషమైనది. అయన ధైర్యవంతుడు, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో భగవద్గీత ద్వారా లోతైన స్ఫూర్తిని పొందిన సుభాష్ చంద్రబోస్ త్యాగం, పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ కమీషనర్ టి.రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప, సహాయ కమీషనర్ పార్వతి, యూత్ చైర్మన్ అజారుద్దీన్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణం లోని సత్యసాయి కళ్యాణ మండపం లో గురువారం రాష్ట్ర విద్య శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతో రమేష్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకి, మాజీ ఎమ్మెల్యేకి పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్ శాలువ కప్పి స్వాగతం పలికారు. అనంతరం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భముగా నారా లోకేష్ పుట్టిన రోజు కేకును ఎమ్మెల్యే చేతులు మీదుగా కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నేతలు విజయ్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, రఫీ, పరసా రాజా, బొమ్మన్ శ్రీధర్, పార్థసారథి, సంచి కృష్ణయ్య, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పార్థసారథి అందరితో కలిసి రక్తదానం చేసి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. ఈ సమావేశంలో రక్తదాతలకు సర్టిఫికెట్లు అంద జేశారు. అనంతరం రైల్వే గేట్ వద్ద ఉన్న టిడిపి కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

కొత్తపేట ఎమ్.యు.పి స్కూల్లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కొత్తపేట ఎమ్.యు.పి స్కూల్ నందు ఘనంగా జరుపుకున్నారు. మంత్రి లోకేష్ జన్మదినంను పురస్కరించుకొని కొత్తపేట ఎమ్.యు.పి స్కూల్ నందు విద్యార్థులు కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సుమతి, మాజీ కౌన్సిలర్లు అనిత, సుప్రజ, సరోజమ్మ, అనూష, సునీత మరియు స్కూల్ హెచ్ఎం గజేంద్ర, భారతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినం వేడుకలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత, టిడిపి శ్రేణులు గురువారం ఘనంగా జరుపుకున్నారు.శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చురగొంటున్న యువ నాయకుడు మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా ఆ దేవదేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఆశీస్సులు అందించాలని ప్రార్థించారు. విజన్ ఉన్న యువ నేత సారధ్యంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. యువగళంలో 3250 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను గుర్తించి, ప్రజలను చైతన్యవంతులు చేశారని పేర్కొన్నారు. నాడు యువగళంలో ప్రజలకు ఇచ్చిన హామీలను టిడిపి అధికారంలోకి వచ్చి మంత్రిగా హామీలను నెరవేరుస్తున్న గొప్ప యువ నాయకుడు అని అభివందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు సూచన మేరకు చిత్తూరు నగరంలో పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం తపోవనం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు కాజూర్ రాజేష్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, ఎంపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కోదండయాదవ్, కాజూరు శీన, రాజేష్, మహేష్, గల్లా రమేష్, రాకేష్, శోభన్ బాబు, గంగాధర, గాంధీ జిలాని తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని దేవళంపేట లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగుతమ్ముళ్లు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాములు శేషాద్రి కుమార్, సీనియర్ నాయకులు చిన్నం రెడ్డి, రాజగోపాల్ నాయుడు, భావ్యం సతీష్ నాయుడు, బూత్ కన్వీనర్ బొగ్గుల పవన్ కుమార్, తిప్పినాయుడు పల్లి బూత్ కన్వీనర్ షణ్ముగం, లోకనాథ్ నాయుడు, వినోద్, శేఖర్, కిరణ్ రేణు, భద్రయ్య, మునికృష్ణ, ప్రతాప్, లవ్ కుమార్, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం నారాయణవనం పిహెచ్ సి పరిధిలోని నారాయణవనం-3, భీముని చెరువు సచివాలయంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు విశేష స్పందన లభించిందని వైద్యాధికారి డాక్టర్ రాగసుధ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, జనవరి 24న ఎరికంబట్టు, నారాయణవనం-2, జనవరి 27న కొండలచెరువులో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు కె.శారదమ్మ, వి.మురుగేశం, పంచాయతీ కార్యదర్శులు టిపి.షణ్ముగం, సుజన, స్థానిక నాయకులు కెవిఎస్.రవి, భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఎల్ హెచ్ పిలు జె.ఐశ్వర్య, సి.నవనీత ఏఎన్ఎంలు బి.జయలక్ష్మి, నాగరాణి, స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం ఎదుట గురువారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ 100 నియోజకవర్గాలలో సుమారు 4000 కిలోమీటర్లు మేర పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలు చైతన్యం కలిగించిన వ్యక్తి వైఎస్ఆర్‌పి ప్రభుత్వాన్ని పడదోసిన లోకేష్ ప్రభుత్వాన్ని నిలబెట్టిన ఏకైక యువకుడు నారా లోకేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సముద్రాల మునెయ్య నాయుడు, సముద్రాల రవి నాయుడు, భాస్కర్ యాదవ్, నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు ఎడాం వెంకటాచలం, కార్తీక్ నాయుడు, మధు నాయుడు, దాము రెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరరాఘవులు, చెంచు రామానాయుడు, రామదాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మా భూమిని కబ్జా నుంచి కాపాడండి

విశాలాంధ్ర-రేణిగుంట: మా తాతల నాటి నుంచి మా అనుభవములో ఉన్న భూమిని కొందరు ప్రైవేట్ వెంచర్‌కు దారి కోసం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు నాగముంతల రవి ఆరోపించారు. రేణిగుంట మండలం కృష్ణాపురం లెక్క దాకులు లోని 308/8 లో గల మూడెకరాల 30 సెంట్లు భూమి లో కొందరు ప్రైవేట్ వెంచర్ కు దారి కోసం మట్టి తోలడంతో గురువారం వివాదం అయింది.దిగువ మల్లవరం గ్రామానికి చెందిన నాగముంతల రవి మాట్లాడుతూ 1930 నుంచి మా తాత నాగముంతల చిన్న స్వామి పేరు మీద మూడెకరాల 30 సెంట్లు రిజిస్టర్ అయ్యిందని అన్నారు. అప్పటినుంచి మా కుటుంబ అనుభవంలోనే భూమి ఉందని తెలిపారు. 1957లో మా నాన్న మా పెదనాన్నలకు భాగ పరిష్కారాలు చేసి ఇరువురికి రిజిస్ట్రేషన్ చేయించారని అన్నారు. మా అనుభవంలో ఉన్న భూమిలో గత ప్రభుత్వంలో రేణిగుంట సిఐగా విధుల్లో ఉన్న అంజు యాదవ్ భర్త గంగాధరం, తమ్ముడు అంజి నాపై అక్రమ కేసులు పెడుతామని బెదిరించి మా భూమిలో వాళ్ళ వెంచర్కు దారి వేసుకున్నారని తెలియజేశారు. ప్రస్తుతం వాళ్లే మళ్లీ మా భూమిని ఆక్రమించుకొని దారి వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మా అనుభవంలో ఉన్న భూమిని ఆనాడు ఆన్లైన్లో నమోదు చేయలేదని దాన్ని అదునుగా చేసుకొని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు కనీసం స్పందించటం లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్

విశాలాంధ్ర-కోట: రాష్ట్ర అభివృద్ధిలో నిరంతరం శ్రమిస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా పేరుపొందిన ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అని టిడిపి సీనియర్ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా టిడిపి అభిమానులు,నాయకులు పాల్గొని 200 యూనిట్లు రక్తదానం చేశారు, వైద్యశాలలోని రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ లోకేష్ దావోస్ పర్యటనతో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు పరిశ్రమలు రానున్నాయన్నారు. యువగళం పేరుతో కిలోమీటర్లు మేర పాదయాత్ర చేసి యువత, పేదల సమస్యలు తెలుసుకొని వాటిని నెరవేర్చేందుకు నిరంతరం కృషిచేస్తున్నారని కొనియాడారు. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ లోకేష్ సారధ్యంలో టీడీపీ కార్యకర్తలసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏదైనా ప్రమాదం జరిగితే వారికుటుంబానికి అండగా ఉండేందుకు తక్కువప్రీమియంతో ఐదు లక్షలు ప్రమాద బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా రికార్డుస్థాయిలో కోటికి పైగా సభ్యత్వాల నమోదుచేసి రికార్డు సృష్టించారన్నారు. కార్యకర్తలకు భరోసా కల్పించేది టిడిపి మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు దశరథరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, గండవరం సుష్మా రెడ్డి, తీగల సురేష్ బాబు, కోకర్ల మధుయాదవ్, శ్రీధర్ రెడ్డి, కోనిశెట్టి రమేష్, చాపల శ్రీనివాసులు, కృష్ణపట్నం చంద్రశేఖర్, ఎంపీటీసీలు షేక్ షంశుద్దీన్, దారా సురేష్, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, పోలమ్మ సుహాసిని, మర్రిపోలయ్య, అనిల్, యాకసిరి చిన్నయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద మసీదు వీధిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పెద్ద మసీదు వీధి నందు ఫ్రూట్ మర్చంట్, అసోసియేషన్ ముస్లిం యువత ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షాకీర్ అలి పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, యువతకు కేక్ తినిపించారు. తదుపరి మంత్రి నారా లోకేష్ కు యువతతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షాకీర్ అలి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం లోని ఫ్రూట్ మర్చంట్ ముస్లిం యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారని తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ మైనార్టీల సంక్షేమానికై అనేక పథకాలను తీసుకొని వస్తూ మైనార్టీల విద్యార్థుల సంక్షేమానికి విద్యా వ్యవస్థను మెరుగుపరుస్తూ, మైనార్టీలు అభివృద్ధి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఉర్దూ పాఠశాలలు. టీచర్స్ నియమించి. ఉర్దూ భాష మెరుగుపరుస్తూ ఉర్దూ విద్యను మైనారిటీల చిన్నారులకు అందుబాటులో తీసుకువచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు షఫీ, నూరు మిర్జావలి, వెంకటేశు చౌదరి. మీర్జా ఆజాద్, చానా అహ్మద్ బాషా, జిమ్ లేషా, తహలీల్, మీ మీర్జా శ్రీనివాసులు, ముజిబ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ భక్తి అలవరుచుకోవాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: విద్యార్థులు దేశ భక్తి అలవరచు కోవాలని తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కయ్యూరి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం జైహింద్... ఢిల్లీ ఛలో... మీరు రక్తాన్ని ఇవ్వండి నేను స్వాతంత్ర్యాన్ని ఇస్తాను... అంటూ బ్రిటిష్ ప్రభుత్వంపై ఆజాద్ హింద్ ఫౌజ్ దళాన్ని ఏర్పరచి వీరోచితంగా పోరాడిన దేశ భక్తుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఆయనను స్మరిస్తూ బాల్య దశ నుంచే ప్రతి ఒక్కరూ దేశ భక్తిని అలవరు చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్యాట్ ఒలింపియాడ్ లో శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలో గల శ్రీచైతన్య పాఠశాల (మొదటి బ్రాంచ్) విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీ పరీక్షల్లో వీరు నగదు బహుమతి, పతకం సంపాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ... శ్రీ చైతన్య విద్యార్థులు అన్ని రకాల ఒలింపియాడ్ పరీక్షల్లో ముందంజలో ఉంటారన్నారు. క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో మొత్తం 43 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో ఆరవ తరగతికి చెందిన హర్ష ఆదిత్య, తుషిత, మనస్విని... ఏడవ తరగతికి చెందిన ఎం. చేతన్, మీసాల్, నవ్య శ్రీ నగదు బహుమతి పొందారన్నారు. 17 మందికి పతకాలు, సర్టిఫికెట్లు... 19 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చినట్లు సురేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ బాలాజీ, భీమ్ శ్రీ శంకర్, సి- బ్యాచ్ ఇంచార్జి గిరిజ, ఏవో శివకృష్ణ రాజు పాల్గొన్నారు.

నారాలోకేష్ జన్మదినం సందర్భంగా రక్త దానం

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర విద్యాశాఖా మంత్రి మరియు చంద్రబాబు నాయుడి కుమారుడు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామిల ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంబరాలు జరుపుకున్నారు అనంతరం కుప్పం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి రక్తం దానం చేయగా ఆయనను అనుసరించి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు యువనేత జన్మదినం సందర్భంగా రక్తదానం అందించారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నకృష్ణ, చలపతి, నందా రెడ్డి, మహ్మద్ రఫీ, నియాజ్ అహ్మద్, రామ్మూర్తి, ఆదిల్ భాషా, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

8వ వార్డులో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని 8వ వార్డులు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 8వ వార్డులో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు 34వ జన్మదిన శుభ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథ ఆచారి ముఖ్య అతిథిగా, ఎనిమిదవ వార్డ్ ఇన్‌ఛార్జి తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మహిళలు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖమంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. నారాలోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు, పార్టీ శ్రేణులు లోకేష్ జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్, సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు, క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి, లోకయ్య రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద పార్టీ శ్రేణుల మధ్య భారీ కేకును టిడిపి పరిశీలకులు చంద్రశేఖర్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీలో అంకితభావంతో పని చేసే వారందరికీ సముచిత స్థానాన్ని కల్పించడంలో మంత్రి నారా లోకేష్ ప్రాధాన్యత ఇస్తారన్నారు. అలాగే రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని ఇదివరకే మంత్రి లోకేష్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలోనే టిడిపి కార్యకర్త ప్రమాదవశాత్తు చనిపోతే బీమా సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయ్యేందుకు మంత్రి నారా లోకేష్కు అన్ని అర్హతలు ఉందన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని వీకేఎన్ కళ్యాణ మండపంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కోఆర్డినేటర్ శ్రీపతి బాబు, పార్టీ నేతలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు, విద్యార్థులు రక్తదానం ఇచ్చారు. గుంటూరు మెడి పల్స్ నిర్వాహకులు దాతలకు బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలసుందరం రెడ్డి, మురళి (చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు, రాధాకృష్ణ, జడేరి బాబు, షణ్ముగం, ప్రభాకర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, సురేష్ హేమభూషణం, ధనశేఖర్, అరుల్నాదన్, మోహన్, దనేష్ కుమార్, సుబ్రహ్మణ్యం రాజు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల కేంద్రం లోని కూడలి వద్ద నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని, లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ యువ నేత నారా లోకేష్ కార్యకర్తల అభివృద్ధి కోసం, ఆనాడు వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవడం కోసం సుదీర్ఘమైనటువంటి యువ గళం పేరుతో పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు నష్టాలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నారని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షించే దాంట్లో భాగంగా ఈరోజు యువత ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులను మన రాష్ట్రంలో తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నారని కొనియాడారు. గత మూడు రోజులుగా దావోస్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు పాల్గొని కలిసి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారని చెప్పారు. నారా లోకేష్‌కి శ్రీకాళహస్తీశ్వర సమేత జ్ఞాన ప్రసూనాంబ ఆశీస్సులు, కలియుగ వైకుంఠ నాదుడైన వెంకటేశ్వర స్వామి దీవెనలు దీవెనలు ఉండాలని, మరిన్ని జన్మదినాలు వారు జరుపుకోవాలని ప్రార్థిస్తున్నామని గురువారెడ్డి అన్నారు. అనంతరం పార్టీ నాయకులు ఏర్పేడు లోని డేవిడ్ లెప్రసీరీస్ ఆసుపత్రి నందు హెచ్ఐవి, లెప్రసీ వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పున్నారావు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మండల ఎక్స్ వైస్ ఎంపీపీ మురుగన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్లమెంట్ ఎస్సీ అధికార ప్రతినిధి రమణయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, పార్టీ నాయకులు శ్రీనివాసులు, నిరంజన్, సి.గోపాల్ రెడ్డి, కైలాసం, గోపాల్ రెడ్డి, కె.వి రమణ, బి.రమణయ్య యాదవ్, సుబ్బరామిరెడ్డి, వెంకటయ్య, సుబ్రమణ్యం రెడ్డి, వరదప్ప నాయుడు, బాబు, సోము, హరి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు కాలనీలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయతీ, చంద్రబాబు నాయుడు ఎస్టి కాలనీ నందు ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సంద ర్భంగా కేక్‌ను కట్ చేసి చిన్నారుల సమక్షంలో సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ లోకేష్ విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తూ ప్రతి అంగన్వాడి స్కూల్ నందు బాత్ రూమ్ లు, మంచినీటి సదుపాయాలు కల్పిస్తూ గతంలో ఏ విద్యాశాఖ మంత్రి చేయలేని అభివృ ద్ధిని లోకేష్ అందజేస్తున్నారని, ఎక్కడైనా కాలేజీ నందు చిన్న సమస్య ఉన్న ఒక్క మెసేజ్‌తో స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ తాతకు తగ్గ మనవడుగా, తండ్రికి తగ్గ తనయులుగా, అంచలంచెలుగా ఎదుగుతు న్నారని కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి లోకేష్ ని ఆదర్శంగా తీసుకొని తమ సొంత నిధులతో హాస్టళ్ళలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే కి దక్కింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, వెంకటేష్, బాలసుబ్రమణ్యం, మోహన్ రావు, గోపాల్, నాగేశ్వరరావు, ఏ.వెంకటేశ్వర్లు, భార్గవ్ కుమార్, సుబ్రహ్మణ్యం, సూరయ్య, అయ్యప్ప, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎల్ఎం-2 సెమిస్టర్-4 ఫలితాలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లా నందు నిర్వహించబడినటువంటి 2022-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండు మరియు నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎన్ఎల్ఎస్ఏ) వ్యవస్థాపక అధ్యక్షులు సుందర్ రాజు మాట్లాడుతూ ఎల్ఎల్ఎం కోర్సు సంబంధిత రెండు మరియు నాలుగు సెమిస్టర్ యొక్క ఫలితాలు జాప్యం కావడం వలన అనేకమంది విద్యార్థులు తమ యొక్క ఉపాధి అవకాశాలను కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్నారు. ఫలితాలు ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. తక్షణమే ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ నిదానం కోటేశ్వరరావు, రెడ్డి మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి మంత్రి లోకేష్ ఎనలేనికృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు తిరుపతిలో ఘనంగా జరిగాయి. లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రుయా ఆస్పత్రి వద్ద ఎన్డీఏ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. టిడిపి పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ , జీవకోనలో కార్పోరేటర్ అన్నా అనిత జీవకోనలోని సత్యనారాయణపురంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడిపేందకు నిత్యం కృషి చేస్తున్న యువనాయుడు లోకేష్ అని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని ఐటి రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు లోకేష్ చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన చెప్పారు. ప్రజాసేవలో లోకేష్ మరింతగా రాణిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, శ్రీధర్ వర్మ, ముని శేఖర్ రాయల్, బీజీ కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్ , మన్నెం శ్రీనివాస్, ఆనంద్ యాదవ్, ఆముదాల తులసి, జనసేన నాయకులు రాజా రెడ్డి, బాబ్జీ , కేఎంకే లోకేష్, శీను, జానకిరామ్ రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరులో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర మంత్రివర్యులు, యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను చిత్తూరు నియోజకవర్గంలో అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు నగరంలో పలు ప్రాంతాల్లో నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి నారా లోకేష్ ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషాలతో ఉండాలని, అధికారంలో ఉంటూ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయికి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పుట్టినరోజు నాడు.. విదేశాల్లో ఉంటూ రాష్ట్రానికి మంచి జరిగేలా, పెట్టుబ డులు వచ్చేలా సదస్సుల్లో పాల్గొనడం మంత్రి నారా లోకేష్ కు చెల్లిందన్నారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేశారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. గాంధీ విగ్రహ కూడలి, 5వ డివిజన్లో అన్నదానం చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా పార్టీ అధ్యక్షులు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు వసంత కుమార్, వి.సురేంద్ర కుమార్ చౌదరి, కోదండ యాదవ్, సప్తగిరి ప్రసాద్, బాలాజీ నాయుడు, హేమాద్రి నాయుడు, రాజేశ్వరి, అరుణ, మెసక్, మోహన్ రాజ్, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా "సంక్రాంతి సందడి"

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో కువైట్‌లోని అబ్బాసియాలోని ఇండియన్ సెంట్రల్ స్కూల్‌లో "సంక్రాంతి సందడి" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఇది తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా సంజయ్ ములుక్ (ఐఎఫ్ఎస్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, భారత రాయబార కార్యాలయం, కువైట్), మానస్ రాజ్ పటేల్ (ఐఎఫ్ఎస్, ఫస్ట్ సెక్రటరీ, కమ్యూనిటీ వెల్ఫేర్, లేబర్) లు గౌరవప్రదంగా హాజరయ్యారు. వారు ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను, వైభవాన్ని అక్కడ ప్రజలకు తెలియజేశారు. ప్రఖ్యాత నేపథ్య గాయని కుమారి ఉమనేహా, ప్రముఖ జానపద కళాకారిణి "పల్సర్ బైక్ రమణ" తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక చైతన్యంతో నిండిపోయింది, భోగి మంటలు, కోడి పందాలు, కర్రసాము, చెక్కభజన వంటి సాంప్రదాయ కార్యకలాపాలతో పాటు మహిళల కోలాటం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు మరియు పిల్లల ఆహ్లాదక రమైన సంగీత నృత్యాలు అందరికీ ఆనందం మరియు పండుగ ఉత్సాహాన్ని కలిగిస్తాయి. తెలుగు గ్రామాల నుండి సాంప్ర దాయ సంక్రాంతి కార్నివాల్ యొక్క స్ఫూర్తిని సంగ్రహించడానికి, టికెఎస్ సాంస్కృతిక స్టాళ్లను కూడా ఏర్పాటు చేసింది, ఇది హాజరైన వారికి ప్రామాణికమైన, లీనమయ్యే అనుభ వాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయంగా మరియు అద్భు తంగా విజయవంతం చేయడంలో అమూల్యమైన సహకారం అందించిన అంకితభావంతో కూడిన వాలంటీర్లు, వార్షిక స్పాన్సర్లు (అల్ముల్లా ఎక్స్ఛేంజ్, టీవీఎస్ కార్గో,ట్రావెల్స్, సిటీ క్లినిక్, మలబార్ డైమండ్ , గోల్డ్ జ్యువెలర్స్), నైపుణ్యం కలిగిన కొరియోగ్రాఫర్లు, ఉత్సాహభరి తమైన స్టాల్ విక్రేతలు మరియు హాజరైన వారందరికీ తెలుగు కళా సమితి అధ్యక్షుడు శ్రీ కృష్ణం రాజు దొమ్మరాజు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ గుణం శ్రీనివాస్ మరియు కార్యవర్గ బృందం హృదయపూర్వక కృత జ్ఞతలు తెలిపారు.సురక్ష డెవలపర్స్ ఎండీ వంశీకృష్ణ రెడ్డి, మను విష్ణు ఫైన్ సర్వ్ శ్రీకాంత్ రెడ్డి, సింధు క్యాండోర్ ఇంటర్నేషనల్ స్కూల్ తిరుపతి, సంప ంగి గ్రూప్ కంపెనీస్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యేచే సత్య మాస్టర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18, 19, 20వ తేదీల్లో ఘనంగా నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ లో హైదరాబాద్ కు చెందిన సినీ కొరియోగ్రాఫర్ సత్య మాస్టర్ (సత్య మీడియా) వారిచే మూడు రోజులపాటు కన్నుల విందుగా సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఫెస్టివల్‌లో సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా నిర్వహించినందుకు సత్య మాస్టర్ ను సులూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సినీ కొరియోగ్రాఫర్ సత్య మాస్టర్ ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీని శాలవాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సినీకొరియోగ్రాఫర్ సత్య మాస్టర్ మాట్లాడుతూ ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నాకు అవకాశం కల్పించిన సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి, శాసనసభ్యురాలు భర్త పార్థసారధికి, టూరిజంశాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కు, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, నెల్లూరు జిల్లా మాజీ శాసన మండల సభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి కి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కి, అన్ని శాఖల అధికారులకు, పోలీసు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐటెం మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా సత్యసాయి కళ్యాణ్ మండపం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సత్యా మాస్టర్ పాల్గొని ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న మంత్రివర్యులు నారా లోకేష్ కు సభా పూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, మాధవ నాయుడు, ఏజీ కిషోర్, బొమ్మన శ్రీధర్, దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, తాటిపర్తి శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సినీ హీరో నితిన్‌ను
ఘనంగా సన్మానించిన అభిమానులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుమల దర్శనార్థం విచ్చేసిన హీరో నితిన్‌ని ఆయన అభిమానులు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. తిరుమల దర్శనార్థం విచ్చేసిన హీరో నితిన్‌ని తిరుపతి ఎయిర్పోర్ట్ నందు అభిమానులు నాగమల్లి దుర్గా ప్రసాద్, బాలాజీ రెడ్డి, వినయ్ కుమార్, సాయినాయుడు ఘనస్వాగతంపలికి,కలంకారిశాలువతో సన్మానించారు.

మునిరత్నంకు నివాళులర్పించిన చెవిరెడ్డి, తిరుపతి మేయర్ శిరీష

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం అరిగిలవారి పల్లిలోఇటీవల మృతి చెందిన జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణియాదవ్ తండ్రి, జర్నలిస్ట్ పానేటి చెంగల్రాయులు మేనమామ అయిన దళవాయి మునిరత్నం మృతి చెందారు. గురువారం కర్మ క్రియలు సందర్భంగా చంద్రగిరి మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషలు అరిగిలవారిపల్లె చేరుకొని ఘన నివాళి అర్పించారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి అరిగిలవారిపల్లెకు చెందిన దళవాయి మునిరత్నం భోగి పండుగ రోజు గుండెపోటుతో మృతి చెందారు. అనంతరం కర్మ క్రియలను గురువారం నిర్వహిస్తున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అదేవిధంగా బంధువైన తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష గ్రామాన్ని చేరుకొని కర్మ క్రియలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, హాజరై మునిరత్నంకు ఘననివాలి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ప్రజలందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ యంపిపి వెంకటరత్నం, యంటిసిలు మాదవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, సిపిఐ నాయకులు జనార్దన్, నాయకులు మల్లంచంద్రమౌళిరెడ్డి, జనార్దన్ యాదవ్, మస్తాన్, అగరాల దేవారెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ యాదవ్, సిహెచ్ రెడ్డెప్ప, కసాగోపాల్, అమాస నాగేశ్వరరావు, అజయ్ పాల్గొన్నారు.